రాత బాగుంటే మార్కుల పంటే!

- దస్తూరీ సాధన చేస్తే మంచిదంటున్న నిపుణులు
- టెన్త్, ఇంటర్ పరీక్షలకు ఆసన్నమైన సమయం

రాయవరం: పది, ఇంటర్మీడియెట్ పరీక్షలు సమీపిస్తున్నాయి. ఇప్పటికే బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశాయి. మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు, మార్చి 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. డిగ్రీ, వృత్తి విద్యా కోర్సుల వార్షిక పరీక్షలు మరికొద్ది నెలల్లో రానున్నాయి. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని చదవడం ప్రారంభించారు. విద్యాశాఖ అధికారులు కూడా ప్రత్యేక ప్రణాళికను పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. పరీక్షల్లో ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయడం ఎంత ముఖ్యమో, చేతిరాత కూడా అంతే ముఖ్యమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చేతిరాత బాగుంటే మూల్యాంకనం చేసే వారికి సులువుగా అర్థమవుతుంది. ఫలితంగా మంచి మార్కులు వేస్తారు. దస్తూరీ బాగా లేకుంటే..సమాధానం అర్థంకాక ఒక మార్కు, లేదా అరమార్కు అయినా తగ్గే అవకాశం ఉంటుంది. ఈ ప్రభావం టోటల్ మార్కులపై పడుతుంది. అందువల్ల విద్యార్థులు చేతిరాతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. విద్యార్థులు రోజుకు అరగంట అయినా చేతిరాతపై సాధన చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



చేతిరాత ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థి

మార్కుల సాధనకు చేతిరాత కీలకం

మన చేతిరాతను బట్టి కూడా మన మనస్తత్వాన్ని, గుణగణాలను కూడా అంచనా వేయవచ్చునని నిపుణులు చెబుతారు. పరీక్షల్లో చేతిరాత కీలకంగా మారుతుంది. అందంగా రాసే అక్షరాలకు వచ్చే అదనపు మార్కులే మంచి ఫలితాలు అందిస్తాయి. పరీక్షల్లో ఫలితాన్ని, భవితను నిర్దేశించేది అందమైన అక్షరాలేనని విషయ నిపుణులు పేర్కొంటున్నారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు, గ్రేడులు సాధించడానికి ప్రణాళికలు రూపొందించుకుంటారు. చేతిరాత గురించి మాత్రం పట్టించుకోరు. దీంతో అనుకున్న మార్కులు పొందలేక పోతుంటారు. ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతను పెంచుకుంటే మంచి రాత వస్తుంది.

ఇవీ సూచనలు

- ప్రతి విద్యార్థి జవాబు పత్రాల బుక్‌లెట్‌లో సమాధానాలు స్పష్టంగా రాయాలి.
- నాలుగు వైపులా మార్జిన్లు(బార్డర్లు) వేసుకుంటే మంచిది.
- ఒక లైనుకు మరో లైనుకు సెంటీమీటర్ గ్యాప్ ఇవ్వాలి.
- అక్షరాలు మరీ పెద్దవి, చిన్నవిగా ఉండకూడదు. పేపరంతా ఒకే స్థాయిలో అక్షరాలు ఉండాలి.
- గుండ్రంగా, అందంగా రాస్తే మంచి మార్కులు పొందే అవకాశం ఉంటుంది.
- గొలుసులా అక్షరాలను రాస్తే మంచి మార్కులు వచ్చే అవకాశం ఉండదు.
- బుక్‌లెట్‌లో వాక్యాలు పైకి కిందకు లేకుండా వరుస క్రమంలో ఉండాలి.
- బొటన వేలు, మూడవ వేలికి మధ్య చూపుడు వేలు సహాయంతో పెన్నును చక్కగా పట్టుకోవాలి.

జిల్లా వ్యాప్తంగా

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 70వేల మంది విద్యార్థులు వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు. లక్ష మందికి పైగా విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. ఏడాదంతా చదివినది పేపరుపై పెట్టే సమయం సమీపిస్తోంది. చేతిరాత బాగుంటే విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. పరీక్షల సమయంలో ఇటు సబ్జెక్టులకు సన్నద్ధం అవుతూ మరోవైపు రోజులో కొంత సమయం చేతిరాతపై దృష్టి సారిస్తే పట్టు వస్తుంది.

ఇలా చేయడం వలన రాసే సమయంలో పెన్ను స్పీడుగా ముందుకు కదులుతుంది.

- పరీక్షల సమయంలో విద్యార్థులు తగినంత విశ్రాంతి తీసుకోవాలి. లేకుంటే ఆ ప్రభావం చేతిరాతపై కూడా పడుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటే చేతిరాత చక్కగా వస్తుంది.

ప్రత్యేక శ్రద్ధ



దస్తూరీ అందంగా ఉండేలా విద్యార్థులకు తర్ఫీదునిస్తున్నాం. చేతిరాతను అందంగా తీర్చిదిద్దుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం. చేతిరాత అందంగా ఉంటే పేపరు వాల్యుయేషన్ చేసే టీచర్‌కు విద్యార్థిపై మంచి అభిప్రాయం ఏర్పడుతుంది.

– చిట్టినీడి నిరంజని, జెడ్పీహెచ్ఎస్, మామిడికుదురు, మామిడికుదురు మండలం

సాధనతోనే సాధ్యం



చక్కటి చేతిరాత రావాలంటే సాధనతోనే సాధ్యమవుతుంది. చేతిరాతను అభివృద్ధి చేసుకునేందుకు ప్రతీ రోజు కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. తొలి ప్రశ్న నుంచి చివరి ప్రశ్న వరకు సమాధానాలు గుండ్రంగా రాయాలంటే సాధన తప్పనిసరి.

– ఎం.చంద్రకళ, హెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్, ఉచ్చిలి, ఆత్రేయపురం మండలం.

క్లుప్తంగా

నగరానికి పండగ శోభ



మొదటి బహుమతిగా స్కూటీని అందజేస్తున్న ఎంపీ భరత్ రామ్

సీటీఆర్ఐ: తెలుగు వారి సంప్రదాయ పండగ సంక్రాంతి నగరానికి ముందుగానే వచ్చేసింది. ఎంతో సందడి చేస్తూ నగర వాసులను పలకరించింది. ఆ ఆనందానికి వేదికైన ఆర్ట్స్ కళాశాల పల్లె అందాలతో ఆకట్టుకుంది. ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ సంక్రాంతి సంబరాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఎంపీ భరత్ రామ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలోని 42 డివిజన్ల నుంచి వందల మంది మహిళలు, యువతులు, విద్యార్థినులు తరలివచ్చి రంగవల్లులతో క్రీడా మైదానానికి పల్లె అందాలను తీసుకువచ్చారు.

మెగా రంగవల్లుల పోటీల విజేతలు..

ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన మెగా ముగ్గుల పోటీలో విజేతల వివరాలను ఎంపీ భరత్ రామ్ ప్రకటించారు. స్థానిక 50వ డివిజన్‌కు చెందిన కె.మాధవీలత టీవీఎస్ స్కూటీ (ప్రథమ బహుమతి), ఒకటో డివిజన్‌కు చెందిన ఎం. ఆసన్న కాసు బంగారం (ద్వితీయ), 30వ డివిజన్‌కు చెందిన కె.లావణ్య ఎయిర్ కండిషనర్ (తృతీయ) గెలుచుకున్నారు. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్సార్ సీపీ సిటీ మాజీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



వివేకానందుని జయంతిలో పాల్గొన్న స్వామీజీలు

సీటీఆర్ఐ: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నగరంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కంబాలచెరువు వివేకానంద కూడలి వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానందుడు మన దేశంలో జన్మించడం మనందరి పుణ్యమని కొనియాడారు. శ్రీరామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. స్వామి పరిజ్ఞేయానందజీ, స్వామి సేవ్యానందజీ పాల్గొన్నారు. రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కంబాలచెరువు: రాజమహేంద్రి మహిళా కళాశాలలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆ విద్యాసంస్థల చైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్ట్స్ కళాశాలలో వివేకానందుని చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు పూలమాలలు వేశారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

కడియం: మురమండలోని పిప్పుగ కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పైడిమళ్ల జాన్ కెనడీ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభమైంది. జాన్ కెనడీ కుటుంబ సభ్యులు రిబ్బన్ కత్తిరించి ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అయినవిల్లి వెంకటేశ్వరరావు, మెల్లిమి గంగరాజు పాల్గొన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న కెనడీ కుటుంబ సభ్యులను అభినందించారు. మొత్తం 18 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు.

17న అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం, విశాఖపట్నంలో గల తిరుమల విద్యాసంస్థలలో ఐదు నుంచి 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈనెల 17వ తేదీ ఉదయం 10.00 గంటలకు ఐఐటీ అండ్ మెడికల్ ఫౌండేషన్‌పై అవగాహన సదస్సు జరుగుతుందని ఆ సంస్థ చైర్మన్ నున్న తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు హాజరుకావాలనుకొనే తల్లిదండ్రులు, విద్యార్థులు రాజమహేంద్రవరం క్యాంపస్ కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తిరుమల ఈడీయూ.కామ్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విశాఖపట్నం క్యాంపస్‌లో జరిగే సదస్సుకు హాజరు కావాలనుకొనేవారు ఆ క్యాంపస్‌లో అదే తేదీన నేరుగా సంప్రదించవచ్చన్నారు. 2023లో ఐఐటీ/ఎన్ఐటీ/ఐఐఐటీ/బిట్స్‌లలో 646 మంది విద్యార్థులు సీట్లు సాధించారని, ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన 233 మందిలో 14మంది ఎయిమ్స్‌లో సీట్లు సాధించారన్నారు.

విద్యుత్ నిఘా శాఖ దాడులు

రాజమహేంద్రవరం సిటీ: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ విజిలెన్స్, యాంటీపవర్ తెఫ్ట్ స్క్వాడ్ పోలీస్ ఇనస్పెక్టర్ కె.నాగమోహనరెడ్డి, హెచ్చరిక జారీ చేశారు. గురువారం రాత్రి రాజవోలు గ్రామంలో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న తేజ డైరీపై దాడులు నిర్వహించగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి ముద్దాయికి రూ.2,67,374 అపరాధ రుసుం, 17,000 జరిమానా విధించినట్లు నాగమోహనరెడ్డి శుక్రవారం తెలిపారు.

నర్సరీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి



రైతులతో మాట్లాడుతున్న మంత్రి వేణు

కడియం: కడియం ప్రాంత నర్సరీ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ హామీ ఇచ్చారు. కడియపులంక నర్సరీ అసోసియేషన్ కార్యాలయం వద్ద శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడియం ప్రాంతంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రైతులు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు వైఎస్సార్ సీపీ రాష్ట్రకార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), పార్టీ మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, దొంతంశెట్టి వీరభద్రయ్య సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లు పోలరాజు, నర్సరీ రైతులు మార్గాని సత్యనారాయణ, పల్లా సుబ్రహ్మణ్యం, తాడాల విష్ణుచక్రవర్తి, సింగంశెట్టి శ్రీనివాసరావు, బోణం సత్యనారాయణ, కొత్తపల్లి శివాజీ తదితరులు పలు సమస్యలను మంత్రి వేణు దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు, నర్సరీ మొక్కల రవాణాకు అనువైన రోడ్లను నిర్మించాలని, ఎర్ర మట్టిపై సీనరేజీ రద్దు చేయాలని, చిన్న రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేయాలని, పాలీహౌస్ బకాయిలు తదితర సమస్యలను మంత్రి వేణుకు వివరించారు.

నాణ్యమైన బంగారు ఆభరణాలు



ప్రకాశం నగర్: ఖాతాదారులకు నాణ్యత, నమ్మకంతో కూడిన 916 బీఐఎస్ హాల్ మార్క్ బంగారు ఆభరణాలను ఆర్డర్‌పై సకాలంలో తయారు చేసి అందిస్తున్నామని జెట్టి రాంబాబు (జీఆర్‌బీ) జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జెట్టి రాంబాబు తెలిపారు. తమకు జ్యూయలరీ వ్యాపార రంగంలో 84 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉందన్నారు. స్థానిక మెయిన్ రోడ్డులోని సంస్థ ద్వారా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వచ్చే ఖాతాదారులకు వివిధ రకాల మోడళ్లలో బంగారం, వెండి ఆభరణాలు, జీవితకాలపు గ్యారంటీ, ఎక్స్ఛేంజ్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. తమ అనుభవం, వినియోగదారుల నమ్మకమే వ్యాపార అభివృద్ధికి సోపానాలన్నారు.

అందరికీ అందుబాటు ధరల్లో..

ప్రకాశం నగర్: అందరికీ అందుబాటు ధరల్లో హోల్‌సేల్‌గా విక్రయాలు జరుపుతున్నామని, లాలా చెరువులోని సువిశాల ప్రాంగణంలో సాయికుమార్ వాల్వ్స్ అండ్ కాక్స్ సంస్థ ఏర్పాటు చేశామని అధినేత రొబ్బి విజయ కుమార్ తెలిపారు. జిల్లా ఆశ్వీరాద్ కంపెనీ ప్లంబింగ్, అగ్రి కల్చర్, వాటర్ ట్యాంకులు, సీపీ ఫిటింగ్స్‌కు ఏకైక అధీకృత డిస్ట్రిబ్యూటర్‌గా తాము కొనసాగుతున్నామన్నారు. ట్రూ బోర్ కంపెనీకి కోస్టల్ ఆంధ్రా డిస్టిబ్యూటర్‌గా వ్యవహరిస్తున్నామన్నారు. అన్ని ప్రముఖ కంపెనీల సీపీవీసీ, యూపీవీసీ, ఎస్‌డబ్ల్యూఆర్, అగ్రికల్చర్, శానిటరీ, సీపీ ఫిట్టింగ్స్‌ను హోల్‌సేల్‌గా సరఫరా చేస్తామని తెలిపారు. డీలర్లకు , కస్టమర్లకు, శ్రేయాభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులకు నమ్మకమైన సేవలు

ప్రకాశం నగర్: స్థానిక మెయిన్ రోడ్డులోని ఆక్వార్ గ్రూప్ టెక్స్‌మో మోటార్స్ డీలర్ శ్రీనివాస ఎలక్ట్రికల్ ద్వారా రైతులకు నమ్మకమైన సేవలు అందిస్తున్నామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అల్లూరి రాంబాబు తెలిపారు. వ్యాపార రంగంలో తమకు 24 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. మోనోబ్లాక్స్, సబ్ మెర్సిబుల్స్, ఓపెన్ వెల్ సబ్ మెర్సిబుల్స్‌ను నాణ్యత ప్రమాణాలతో రాజమహేంద్రవరం చుట్టు పక్కల రైతులకు అందజేస్తున్నామన్నారు. రైతుల నమ్మకమే మా వ్యాపార అభివృద్ధికి కారణమన్నారు.

నవయుగ ధన్వంతరి డాక్టర్ యల్లాప్రగడ

రాజమహేంద్రవరం రూరల్: ప్రపంచ మానవాళి ఆరోగ్యానికి ఆజన్మాంతం కృషి చేసిన నవయుగ ధన్వంతరి డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు అని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జయంత్యుత్సవాన్ని స్థానిక హుకుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్లో కమ్యూనిటీ పారామెడిక్స్-ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది.

ప్రజలకు మెరుగైన వైద్యం

కంబాలచెరువు: స్థానిక గంగా ఎమర్జెన్సీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో తక్కువ ఫీజులతో ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పీవీ చైతన్య అన్నారు. వైద్య సేవల్లో 40 ఏళ్ల అనుభవమున్న పిల్లాడి పరమహంస రూ.100 ఓపీ కార్డుతో వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. జలుబు, దగ్గు, అన్ని రకాల జ్వరాలు, కడుపు నొప్పి, షుగర్, బీపీ వంటి వ్యాధులు చూస్తామన్నారు. అలాగే మందులపై 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్టు తెలిపారు.



డాక్టర్ పీవీ చైతన్య

పండగ వేళ.. సందడి భళా



మెయిన్ రోడ్డులో కొనుగోలుదారుల రద్దీ

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): సంక్రాంతి నేపథ్యంలో రాజమహేంద్రవరంలో సందడి నెలకొంది. జిల్లా ప్రధాన కేంద్రానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి వస్తువులు, దుస్తులను కొనుగోలు చేస్తున్నారు. నగరంలోని మెయిన్ రోడ్డు, కోటగుమ్మం సెంటర్, సీతమ్మ సందు వంటి ప్రాంతాలు జనసంద్రంగా మారుతున్నాయి. మహాత్మాగాంధీ హోల్‌సేల్ క్లాత్ మార్కెట్, చందన మార్కెట్‌లకు జనం పోటెత్తుతున్నారు. దుస్తులతో పాటు గాజులు, చెప్పులు, షూస్, బెల్టులు, వాచ్‌లు, బ్యాగ్‌లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలోనే పండగ సీజన్‌తో తమ అమ్మకాలను పెంచుకొనేందుకు వ్యాపారులు ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లను ప్రకటించారు. వస్త్రాల కొనుగోలుపై కార్పొరేట్ సంస్థలు పోటాపోటీగా ఆఫర్లు ప్రకటించడంతో పాటు లక్కీడ్రాలో ఖరీదైన ఖరీదైన కార్లు, బంగారు నక్లెస్‌లు, గృహోపకరణలు అందజేస్తున్నాయి. కొన్ని వ్యాపార సంస్థలు ఎలక్ట్రానిక్ వస్తువులపై కూడా పండగ ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయి. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వలస వచ్చిన కొందరు చిరు వ్యాపారులు ఫుట్‌పాత్‌లపై దుస్తులు, పిల్లలు ఆడుకునే బొమ్మలు, గృహాలంకరణ వస్తువులను విక్రయిస్తున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, ఏజీయో వంటి షాపింగ్ యాప్‌ల్లోనూ పండగకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నారు. రాజమహేంద్రవరంలో పలు జ్యూయలరీ షాపులు, కార్పొరేట్ సంస్థలు పండగ ఆఫర్లు ప్రకటించాయి. బంగారం ధరపై ప్రత్యేక రాయితీ, మేకింగ్ చార్జీల తగ్గింపు, వజ్రాభరణాల కొనుగోలుపై ప్రత్యేక రాయితీ ఇస్తున్నాయి.

రూ.22 లక్షలకే 2 బీహెచ్‌కే ఫ్లాట్

ప్రకాశం నగర్: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాజానగరానికి చేర్చి, తహసీల్దార్ కార్యాలయం వెనుక ఎస్‌పీ రాజు ఇన్ ఫ్రా వారి ఎస్‌కేఆర్ స్మార్ట్ సిటీలో రుడా అనుమతి పొందిన ఓపెన్ ప్లాట్లు, ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయని మేనేజింగ్ డైరెక్టర్లు ఎస్‌పీ రాజు, కోన మోహన్ తెలిపారు. 40 అడుగుల సువిశాలమైన సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, విద్యుత్, వాటర్ ట్యాంక్, కాంపౌండ్ వాల్, గార్డెన్, పార్కు, వంటి సౌకర్యాలతో ఓపెన్ ప్లాట్లు సిద్ధం చేశామన్నారు. 2 బీహెచ్‌కే ఫ్లాట్ రూ.22 లక్షలకే సంక్రాంతి కానుకగా అందిస్తున్నామన్నారు. మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీలకు, పరిశ్రమలకు, నన్నయ యూనిర్సిటీకి దగ్గరగా ఉందన్నారు. కస్టమర్లకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

మన్యం గ్రూపునకు 50 ఏళ్ల చరిత్ర

ప్రకాశం నగర్: మన్యం గ్రూపునకు 50 ఏళ్ల ఘన చరిత ఉందని, ఈ గ్రూపులో భాగంగా మన్యం నవీన్ ఎలక్ట్రికల్ సంస్థను ప్రారంభించి 20 ఏళ్లు అయ్యిందని ఆ సంస్థ మేజేజింగ్ డైరెక్టర్ మన్యం నవీన్ తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో ఇంటికి కావాల్సిన అన్ని రకాల హెవేల్స్, గోల్డ్ మెడల్, వీహాన్, పోలీ క్యాబ్ మొదలగు కంపెనీల నాణ్యమైన ఎలక్ట్రికల్ వస్తువుల డీలర్‌గా ఉంటూ, వినియోగదారులకు అందుబాటు ధరలకే ఎలక్ట్రికల్ సామగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. నాణ్యత, నమ్మకం నవీన్ ఎలక్ట్రికల్స్ సొంతమన్నారు.

ఎస్‌కేవీటీ విద్యార్థికి బంగారు పతకం



క్రాస్ కంట్రీ పోటీలో బంగారు పతకం సాధించిన మోహనరావు

ప్రకాశం నగర్: నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఉభయ గోదావరి జిల్లాల క్రాస్ కంట్రీ పోటీల్లో ఎస్‌కేవీటీ కళాశాల విద్యార్థి బి.మోహనరావు బంగారు పతకం సాధించాడని ప్రిన్సిపాల్ ఎబల్ రాజబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో వివిధ కళాశాలలకు చెందిన 85 మంది ఈ పోటీల్లో తలపడ్డారన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన మోహనరావు ఫిబ్రవరి 10,11 తేదీల్లో మహారాష్ట్రలోని మరట్వాడ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీకి అర్హత సాధించాడన్నారు. అతడికి స్పోర్ట్స్ విభాగం అధిపతి పీఏ కిషోర్ బాబు, గాలి వెంకట రమణ, పీవీబీ సంజీవరావు, శరత్ బాబు, స్వర్ణ శ్రీ, మేడూరు నరసింహ అభినందనలు తెలిపారన్నారు.

గ్యాస్ సిలెండర్ల పట్టివేత

కంబాలచెరువు: శ్రీరామ్ నగర్‌లోని ఒక హోటల్‌లో నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న ఐదు గృహావసరాల సిలెండర్లను విజిలెన్స్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. హోటల్ యజమాని ఎస్.సంతోష్‌పై కేసు నమోదు చేశారు. ఇన్‌చార్జి రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎ.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు అంబేద్కర్

రాజమహేంద్రవరం/సీటీఆర్ఐ: ప్రపంచ దేశాలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి ఎం. సందీప్ అన్నారు. విజయవాడలో ఈనెల 19న అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మృతివనం ప్రారంభిస్తున్న సందర్భంగా శనివారం గోకవరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివ రావు పాల్గొన్నారు.